ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

# VIGNAN PATRIKA
# విజ్ఞాన్ పత్రిక

APTEL/2024/89102

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 131 చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, పేజిలు : 08, వెల రూ. 1/- గురువారం - 11 - జూన్ - 2026


## ఇరాన్‌పై మరిన్ని దాడులు చేయవద్దు



- అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరి అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక
- ట్రంప్ ఒత్తిడితో ఇరాన్‌పై భారీ దాడులను విరమించుకున్న నెతన్యాహు
- లెబనాన్, ఇరాన్ సరిహద్దుల్లో క్షిపణి దాడుల అనంతరం తాత్కాలిక విరామం
- ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌తో అణు ఒప్పందానికి విఘాతం

ఇరాన్‌పై నిరంతరం దాడులు చేస్తూ ఉద్రిక్తతలు పెంచితే అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జరిపిన ఫోన్ సంభాషణల్లో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## పీఓకేలో రక్తపాతం.. పాక్‌పై అంతర్జాతీయ చర్యలు తీసుకోవాలి: భారత్




- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో చెలరేగిన హింస.. 30 మంది మృతి
- చౌకగా పిండి, విద్యుత్ కోరుతూ ప్రజల ఆందోళనలు
- ఘటనను తీవ్రంగా ఖండించిన భారత్
- పాక్‌ను అంతర్జాతీయ సమాజం నిలదీయాలని పిలుపు
- ప్రజలపై పాక్ బలగాల ఊచకోత అని ఆరోపణలు

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని రావల్‌కోట్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో పౌరులు మరణించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. మిగతా 2లో

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేటలో మాల్ కబ్జా



- రెండేళ్లుగా ఎన్నారై కుటుంబానికి వేధింపులు
- అప్పుల పేరుతో రెండేళ్లుగా వేధించి మూతపడేలా చేశాడు
- రూ. 90 లక్షలకు నాలుగేళ్లకు రూ. 7.50 కోట్లు కట్టాలట
- అయినా చెల్లించడానికి ముందుకొచ్చినా ఒప్పుకోవడం లేదు
- ఎలాగైనా మాల్ ని దక్కించుకోవడమే ఎమ్మెల్యే అజెండా

అవసరాల కోసం ఒక ఎన్నారై చేసిన అప్పులను ఆసరాగా చేసుకుని తన మనుషుల ద్వారా చిలకలూరిపేటలో ఉన్న మాల్‌ని కాజేయాలనే కుట్రకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెరదీశాడని వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీ పార్వతి ఆరోపించారు. మిగతా 2లో

అందరి పోరాటంతోనే స్టీల్ ప్లాంట్‌ను

## కాపాడుకున్నాం

'మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి'.. క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను

విశాఖలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన లోకేష్

ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ

- ప్రమాదంపై కమిటీ నివేదిక తర్వాత చర్యలని వెల్లడి
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత ఉద్యోగం హామీ
- కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి లోకేష్ పరామర్శ
- ప్రమాద కారణాలపై ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలంటూ ఆసుపత్రిలో క్షతగాత్రుడి విజ్ఞప్తి
- కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశం
- ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు మంత్రి లోకేశ్ భరోసా



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కాంట్రాక్ట్ లేదా పర్మనెంట్ అనే తేడా లేకుండా మృతుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించిన వివరాలను లోకేష్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనంగా రూ.25 లక్షల మిగతా 2లో

## 12 ఏళ్ల ప్రధాని శ్రీ మోడీ నాయకత్వంలో నవ భారతం

ప్రధానిగా రికార్డు దేశ ప్రజల విశ్వాసానికి ప్రతీక
సమర్ధ నాయకత్వంతో దేశ గతిని మార్చిన శ్రీ మోడీ

ప్రధాని మోడీ రికార్డు దేశానికి హితమన్న వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్
2014 లోక్ సభ ఎన్నికలకు ముందు కొన్నేళ్లుగా దేశంలో నెలకొన్న అస్తవ్యస్థ పరిస్థితుల వల్ల నైరాశ్యానికి గురై సమర్ధవంతమైన నాయకుని కోసం ఉవ్విళ్లూరిన ప్రజలు శ్రీ నరేంద్ర మోడీని స్పష్టమైన మెజారిటీతో ప్రధానిగా ఎన్నుకున్నారని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గుర్తు చేశారు



ఎన్నికైన ప్రధాన మంత్రుల్లో అత్యధిక కాలం పదవిలో ఉన్న ప్రధానిగా శ్రీ నరేంద్ర మోడీ బుధవారంనాడు రికార్డు నెలకొల్పడం నవ భారత ఆవిష్కరణకు శుభ సూచకమని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. మే 26, 2014న ప్రధానిగా ప్రమాణం స్వీకారం చేసిన మోడీ రేపటికి (బుధవారం) ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకోనున్నారు. ఇప్పటి వరకు దేశ ప్రధానులుగా చేసిన 11 మందిలో మొదటి ప్రధాని స్వర్గీయ నెహ్రూ 4,398 రోజులు పదవిలో ఉన్నారు. గత పన్నెండేళ్లలో ప్రధాని శ్రీ మోడీ నాయకత్వంలో దేశంలో పలు మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు

బాధితులు కోరుతున్న పరిహారం ఇవ్వాలి

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమన్న బొత్స
- మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్
- కార్మికుల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం: బొత్స



విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంలో గాయపడి కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిగతా 2లో

## రాష్ట్ర గవర్నర్,విశ్వవిద్యాలయాల చాన్సలర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేతులమీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న సంతోషిని స్వర్ణ పతక విజేత సంతోషిని




(విజ్ఞాన్ న్యూస్): విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో 10,11,12వ స్నాతకోత్సవంలో ఎమ్మెస్సీ పూర్తిచేసుకుని బంగారు పతకాన్ని సాధించిన సంతోషిని ని అభినందించి ఘనంగా సత్కరించిన ధనలక్ష్మీపురం వాసులు. రాష్ట్ర గవర్నర్,విశ్వవిద్యాలయాల చాన్సలర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేతులమీదుగా మంగళవారం గోల్డ్ మెడల్ అందుకున్న సంతోషిని ని ధనలక్ష్మీపురం క్రీస్తు సహవాస మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ రాజారెడ్డి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించినప్పటికీ తాను గొప్పగా విద్యను అభ్యసించి గోల్డ్ మెడల్ సాధించడం ఎందరికో స్ఫూర్తిదాయకమని సంతోషిని ని కీర్తించారు. తాను మరెంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రపంచాన్ని మార్చడానికి ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని విద్యార్థులు తమ విద్యను వ్యక్తిగత అభివృద్ధికి కాకుండా సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని అన్నారు. గోల్డ్ మెడల్ ను అందుకొన్న సంతోషిని నాయకత్వ లక్షణాలను నిరంతరం పెంపొందించుకుంటూ కరుణ నిజాయితీ వినయం పరస్పర గౌరవం వంటి విలువలను జీవితాంతం పాటించడం ద్వారా అత్యున్నత స్థానానికి




ఎదగవచ్చునని హితబోధ చేశారు. విద్యార్థులందరూ కష్టమైనా నష్టమైనా కష్టపడి కాకుండా ఇష్టపడి చదవడంతో అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చునని దానికి నిదర్శనం సంతోషిని అని అన్నారు. యువత కలలను కనాలని పట్టుదలతో కృషితో ఏ లక్ష్యాన్నైనా సాధించగలిగే శక్తి సామర్థ్యాలు యువతకు విద్యతో అలవాడతాయని అన్నారు. మునుముందు సంతోషిని విద్యలో తాను చేసే వృత్తిలో సమాజానికి యువతకు ఆదర్శంగా నిలుస్తూ అత్యంత గొప్ప స్థాయిలో నిలవాలన్నారు

## గోదావరి కాలుష్యంపై పవన్ స్పందన అభినందనీయం



- గోదావరి ప్రక్షాళనకు కేంద్రం ఏడాదికి రూ. 400 కోట్లు కేటాయించిందన్న వీర్రాజు
- పుష్కరాల నేపథ్యంలో 290 గ్రామాలను అభివృద్ధి చేయాల్సి ఉందని వ్యాఖ్య
- ఆంధ్ర పేపర్ మిల్లుకి నోటీసులు ఇవ్వాలని పవన్ ఆదేశించడంపై హర్షం

గోదావరి కాలుష్యంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించిన తీరు అభినందనీయమని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గోదావరిని కాలుష్యం నుంచి కాపాడేందుకు ఆంధ్రా పేపర్ మిల్, మిగతా 2లో






## నారా లోకేశ్ నియంతలా వ్యవహరిస్తున్నారు



- స్టీల్ ప్లాంట్ బాధిత కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలన్న అమర్‌నాథ్
- కార్మిక సంఘాలను బెదిరించే ధోరణిలో లోకేశ్ మాట్లాడారని విమర్శ
- ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ తనూజ రాణి డిమాండ్ మిగతా 2లో

VIGNAN PATRIKA APTEL/2024/89102 విజ్ఞాన్ పత్రిక తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)



# మరో కోణం

అప్పుడప్పుడు మనిషిలో
దాగి ఉన్న మరోకోణం అనేది
సందర్భాన్ని బట్టి బయటపడుతుంది
నువ్వు ఒప్పుకోలేని నిజాలు
తీసుకోలేని నిర్ణయాలు
నిన్ను నీకే శత్రువుని చేస్తాయి
అసలు దేవుడు ఎవ్వరికీ
అన్యాయం అనేది చేయడు
మనుషులే ఒకరికొకరు
అన్యాయం చేసుకొని
చివరికి దేవుడు పేరు చెప్తారు
అహంకారం పెరిగినప్పుడు
మనిషి ఒక్కడే తన అసలు
స్వభావాన్ని తానే బయటపెడతాడు
మాటలు
ప్రవర్తన
చర్యలు
అతడి వ్యక్తిత్వానికి
అద్ధం పడతాయి
నిజమైన శక్తి అంటే
ఎదుటివాళ్ళను
అణగదొక్కడంలో కాదు
వారిపై ఉన్న అధికారాన్ని
దుర్వినియోగం చేయకుండా
ఉండడంలోనే ఉందని గ్రహించాలి.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385



## షాదీ మంజిల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

-- మంత్రి ని కోరిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞాన్ దినపత్రిక టౌన్ రిపోర్టర్



బుధవారం జిల్లా రివ్యూ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు నెల్లూరు వచ్చిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మహమ్మద్ ఫరూక్ ని ఆర్ ఌ బి అతిథి గృహంలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామరమడుగులో షాదీ మంజిల్ నిర్మాణానికి సంబంధించిన వినతిపత్రం అందజేశారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి మంత్రి తో చర్చించారు.దామరమడుగు పరిధిలోని శ్రీ శ్రీ హజరత్ మలాంగషా వలి దర్గా అంజుమాన్ కమిటీ, స్థానిక ముస్లిం మైనారిటీ సోదరులు ఇటీవల ఎమ్మెల్యే ని కలిసి తమ ప్రాంతంలో శుభకార్యాలు, సామాజిక, మతపరమైన కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి సరైన వసతి (షాదీ మంజిల్) లేక ఎదుర్కొంటున్నఇబ్బందులను వివరించారు. ఈ ప్రాంతంలో దాదాపు 700 ముస్లిం కుటుంబాలకు చెందిన సుమారు 2,000 మంది జనాభా నివసిస్తున్నారని, సామాజిక అవసరాల కోసం ఒక ఉమ్మడి భవనం అత్యంత అవసరమని వారు ఎమ్మెల్యే దృష్టికితీసుకువచ్చారు.ముస్లిం మైనారిటీల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ.40 లక్షల అంచనాలతో నివేదికను సిద్ధం చేయించారు. నిరుపేద ముస్లిం కుటుంబాల సంక్షేమాన్ని, అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని ఆమె మంత్రి ని కోరారు.

## ఢిల్లీలో సీఎంకి స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి





రెండు రోజుల ఢిల్లీ పర్యటన నిమిత్తం బుధవారం దేశ రాజధానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డివిమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా విజయవంతంగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం ఢిల్లీలోని భారత్ మండపంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల ప్రత్యేక సమావేశం జరిగింది. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి తన పర్యటనలో భాగంగా గురువారం రాష్ట్రపతి భవన్, కల్చరల్ సెంటర్‌లో నిర్వహించనున్న నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి కూడా హాజరవుతారు.

## ప్రతినిత్యం అందుబాటులో ఉంటాం.

నెల్లూరు రూరల్ అభివృద్ధి మా లక్ష్యం.



నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలియజేశారు. ఈరోజుఉదయం ప్రజా బాటలో భాగంగా 12వ డివిజన్ మీనాక్షి నగర్ లో స్థానిక ప్రజలతో కలిసి వీధి వీధి తిరిగి సమస్యలను తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , యువనేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 12వ డివిజన్ అభివృద్ధికి 5 కోట్ల 73 లక్షల రూపాయలు నిధులు కేటాయించాం జరిగిందన్నారు.ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నాం ప్రజాదర్బార్ లో వచ్చే సమస్యలను పరిష్కారానికి మా మొదటి ప్రాధాన్యం. ఉంటుందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎప్పుడు ఎక్కడ ఏ సమస్య ఉన్న మీకు అండగా ఉండి మీ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. పై కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి బి.సి. సెల్ అధ్యక్షుడు కుంచాల విజయభాస్కర్, చింతారెడ్డిపాలెం పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ చింతా ప్రభాకర్ రెడ్డి, చింతారెడ్డిపాలెం పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్ ఆల్తూరి మస్తానయ్య, జిజిహెచ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మడపర్తి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పవన్ రెడ్డి, కుండా రామణయ్య, గౌస్ అహ్మద్, మల్లిపెద్ది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, మత్స్యకారులకు రాయితీ పునరుద్ధరించాలి

- యూరియా కోటాను 3 బస్తాలకు పెంచాలని వినతి
- లస్కర్ల జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలి
- కోవూరు డెల్టా ప్రాంతానికి వ్యవసాయ యాంత్రీకరణ బడ్జెట్‌ను పెంచాలి
- రాజుపాళెం రైల్వే అండర్ పాస్ డబుల్ లేన్ విస్తరించాలి
- జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి





రెడ్డి విజ్ఞాన్ దినపత్రిక టౌన్ రిపోర్టర్: నెల్లూరులోని నూతన జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మహమ్మద్ ఫరూక్ , జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ , ఆనం రామనారాయణరెడ్డి , జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను, ప్రజా అవసరాలను సమావేశం దృష్టికితీసుకెళ్లారు.యూరియా పంపిణీ సమస్య రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల ద్వారా ప్రస్తుతం యాప్ ఆధారంగా మాత్రమే యూరియా పంపిణీ జరుగుతోందని, దీనివల్ల ఎకరాకు గతంలో ఇచ్చిన 3 బస్తాలకు బదులు ప్రస్తుతం 2 బస్తాలు మాత్రమే అందుతోందని ఎమ్మెల్యే వివరించారు. యూరియా తగ్గడం వల్ల రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఇన్‌ఛార్జ్ మంత్రి ని కోరారు. అలాగే, యాప్‌లపై అవగాహన లేని సన్నకారు, కౌలు రైతులకు, వ్యవసాయ శాఖాధికారులు చొరవ చూపి అవగాహన కల్పించాలని కోరారు. వ్యవసాయ యాంత్రీకరణకు అదనపు బడ్జెట్ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మండలానికి కేవలం రూ.10-15 లక్షలు మాత్రమే కేటాయించడం రైతుల అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. హార్వెస్టర్లు, ట్రాక్టర్లు, రోటావేటర్ల కోసం రైతులు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. వ్యవసాయ కార్యకలాపాలు విస్తృతంగా సాగుతున్న డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గానికి ఈ పథకం కింద ప్రత్యేకంగా అధిక బడ్జెట్ కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఇన్‌ఛార్జ్ మంత్రి ని కోరారు.తమలపాకు రైతులకు సబ్సిడీ పునరుద్ధరణ కోవూరు మండలంలోని ఇనమడుగు, లేగుంటపాడు, వేగూరు, పడుగుపాడు గ్రామాల్లో దాదాపు 200 నుండి 250 ఎకరాల్లో తమలపాకు సాగు జరుగుతోందని వివరించారు. అవిశె మొక్కలు పెంచి, తమలపాకు తీగ నాటడం రైతులకు ఎంతో ఖర్చుతో కూడిన పని అయినందున, గతంలో ఇచ్చిన విధంగానే 50% సబ్సిడీని ప్రభుత్వం తరపున అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.మత్స్యకారులు, ఆక్వా రైతుల సంక్షేమం కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎం ఎస్ వై ) పథకం కింద ఇచ్చే 40% సబ్సిడీపై మత్స్యకారులు ఆసక్తి చూపడం లేదని, గతంలో (2014-19) మన ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఫిషరీస్ డెవలప్మెంట్ స్కీమ్ (ఖీఱా) తరహాలోనే 75% సబ్సిడీతో బోట్లు, వలలు, ఇంజన్లు అందించాలని కోరారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ మత్స్యకార సొసైటీలకు గతంలో ఇచ్చిన విధంగా 90% సబ్సిడీతో చేప పిల్లలను అందించి వారి జీవన ప్రమాణాలు పెంచాలన్నారు. ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర లేక, పెట్టుబడి వ్యయం పెరిగి నష్టపోతున్నారని, వారికి మేలు జరిగేలా ఏరియేటర్లు, ఇతర వస్తువులపై 50% సబ్సిడీ ఇవ్వాలని ప్రశాంతి రెడ్డి కోరారు.లస్కర్ల జీతాల సమస్య చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడంలో కీలక పాత్ర పోషిస్తున్న జలవనరుల శాఖ లస్కర్ల జీతాల సమస్యపై ప్రతి సమావేశంలో చర్చిస్తున్నా ఇంకా పరిష్కారం కాలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. వారికి తక్షణమే సమయానికి జీతాలు చెల్లించేలా చూడాలని, కనీసం అవుట్ సోర్సింగ్ పరిధిలోకి తెచ్చయినా వారి ఉద్యోగ భద్రతను కాపాడాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆర్డబ్ల్యూఎస్ పనుల వల్ల ఎదురవుతున్న ప్రమాదాలు ఆర్డబ్ల్యూఎస్

శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పైప్‌లైన్, కాలువల మరమ్మత్తుల కోసం రోడ్లపై గుంతలు తవ్వి అలాగే వదిలేయడం వల్ల నియోజకవర్గంలో పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు.రైల్వే అండర్ పాస్ విస్తరణ కోవూరు నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారులపై ప్రమాదాలకు కారణమవుతున్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించి భద్రతా చర్యలుం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా కొడవలూరు మండలం రాజుపాళెం సమీపంలోని టపాతోపు వద్ద ఉన్న సింగిల్ లేన్ రైల్వే అండర్ పాస్ వల్ల నిత్యం ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు నరకం చూస్తున్నారని, దీన్ని డబుల్ లేన్ అండర్ పాస్‌గా మార్చేందుకు జాతీయ రహదారుల సంస్థ (చీనూ×)కు తక్షణమే ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం తరచూ తలనొప్పి, మూర్ఛలు, చూపు



మందగించడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు: డాక్టర్ దినేష్ తరచూ తలనొప్పి వస్తోందా? కారణం లేకుండా వాంతులు అవుతున్నాయా? మూర్ఛలు, చూపు మందగించడం, శరీరంలో ఒక వైపు బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే వాటిని సాధారణ సమస్యలుగా తీసుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవి కొన్ని సందర్భాల్లో బ్రెయిన్ ట్యూమర్‌కు సంబంధించిన ప్రారంభ సంకేతాలు కావచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం సందర్భంగా వైద్య నిపుణులు మాట్లాడుతూ, బ్రెయిన్ ట్యూమర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స విజయవంతం అయ్యే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం ఆధునిక వైద్య సాంకేతికత అందుబాటులోకి రావడంతో బ్రెయిన్ ట్యూమర్ల నిర్ధారణ, చికిత్సలో విశేష పురోగతి సాధ్యమైందన్నారు. బ్రెయిన్ ట్యూమర్ అనేది మెదడులో లేదా దాని చుట్టుపక్కల కణజాలంలో ఏర్పడే అసాధారణ కణాల పెరుగుదల. ఇది నిరపాయమైనదైనా, ప్రాణాంతకమైనదైనా మెదడు పనితీరుపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ట్యూమర్ ఉన్న ప్రదేశాన్ని బట్టి లక్షణాలు మారుతుంటాయి. తలనొప్పి, మూర్ఛలు, మాట తడబడటం, జ్ఞాపకశక్తి తగ్గడం, ప్రవర్తనలో మార్పులు, నడకలో అసమతుల్యత, చూపు లేదా వినికిడి సమస్యలు వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఈ సందర్భంగా డా.దినేష్ గంగాపట్నం కన్సల్టెంట్ న్యూరోసర్జన్, మెడికవర్ హాస్పిటల్స్ మాట్లాడుతూ, “చాలామంది తలనొప్పిని సాధారణ సమస్యగా భావించి నెలల తరబడి నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే తలనొప్పితో పాటు మూర్ఛలు, చూపులో మార్పులు, శరీర బలహీనత వంటి లక్షణాలు ఉంటే వెంటనే నిపుణులను సంప్రదించాలి. ఎంఆర్ఐ, సీటీ స్కాన్ వంటి ఆధునిక పరీక్షల ద్వారా బ్రెయిన్ ట్యూమర్లను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. ప్రస్తుతం మైక్రో న్యూరోసర్జరీ, న్యూరో నావిగేషన్, ఆధునిక రేడియేషన్ థెరపీ వంటి సాంకేతికతలతో అనేక మంది రోగులకు విజయవంతమైన చికిత్స అందించడం సాధ్యమవుతోంది” అని తెలిపారు.ప్రజలు నరాల సంబంధిత లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా బ్రెయిన్ ట్యూమర్‌ను ముందుగానే గుర్తించి మెరుగైన చికిత్స పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# విద్యతోనే పేదరికాన్ని నిర్మూలించగలం.

- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్. నెల్లూరు సిటీ. జూన్ /10(విజ్ఞాన్ ప్రతినిధి )....



నెల్లూరు రూరల్ గాంధీనగర్ లోని ఆర్ఎస్ఎన్ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల వేదిక కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేవలం విద్యతోనే పేదరికాన్ని నిర్మూలించగలమని పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో తాలిం ఏ కార్యక్రమాన్ని తీసుకొచ్చామని, అందులో 250 మంది సెలెక్ట్ అయ్యారని తెలిపారు. ఇక్కడ ఉన్న విద్యార్థుల్లో కూడా ఇద్దరు టాలెంట్ టెస్టులో ప్రతిభ సాధించారని తెలిపారు. గొప్ప ధనవంతుల పిల్లలు ఏ విద్యాసంస్థల్లో అయితే చదువుతారో అదే విద్యాసంస్థల్లో ఈ 250 మందిని చదివిస్తున్నామని అన్నారు. విద్యతోనే సమాజం బాగుపడుతుందని, ఈ 250 మంది ఉన్నత స్థానానికి చేరి వీరు మరో 250 మందికి చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా పొనక కనకమ్మ జయంతి వేడుకలు...



నెల్లూరు సిటీ... జూన్ /10/(విజ్ఞాన్ ప్రతి నిధి ): సామాజిక సమసత వేదిక ఆధ్వర్యంలో భారత మహిళా సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధురాలు కీర్తిశేషులు 135వ పొణకా కనకమ్మ జయంతి సభ బుధవారం నెల్లూరు టౌన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. సామాజిక సమరహతా వేదిక జాతీయ కన్వీనర్ కే శ్యాం ప్రసాద్ తిరుపతి సి ఆయుర్వేదిక్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్ విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ కే పరశురాం రాష్ట్ర మహిళా కన్వీనర్ కే జయప్రద డాక్టర్ కే వెన్నెల పొణకా కనకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జమీందారీ కుటుంబంలో పుట్టిన కీర్తిశేషులు కొనక కనకమ్మ తన 20వ సంవత్సరంలోనే తమ ప్రాంతంలో ప్లేగు వ్యాధి విజృంభనకు గురైనప్పుడు హరిజనవాడల్లో తానే స్వయంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్తులకు శుశ్రూషలు చేసి తొలి హరిజనోద్ధరణ చేపట్టారన్నారు నెల్లూరు పల్లిపాడు స్వంత భూమిలో స్వాతంత్రోద్యమ కార్యక్రమాలు నిర్వహించి జైలుకెళ్లారన్నారు. తదుపరి మహాత్మా గాంధీ పిలుపుమేరకు తన ఆస్తిని బూరివిరాళంగా స్వాతంత్ర ఉద్యమానికి అందించి ప్రత్యక్షంగా సత్యాగ్రహాలను నిర్వహించి జాతీయస్థాయిలో ఆంధ్ర ప్రాంతం నుంచి తొలి మహిళగా గుర్తింపు పొందారన్నారు. మహిళలకు ఉన్నత విద్య, పారిశ్రామిక విద్య అందించేందుకు తన నెల్లూరు నగరంలోని తన సొంత ఆస్తితో శ్రీ కస్తూరి దేవి విద్యాలయం స్థాపించి పూర్తిస్థాయిలో మహిళలకు ఉన్నత విద్య పారిశ్రామిక విద్యలు నేర్పించి పలువురు మహిళా ప్రముఖులు జాతీయ రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు పొందారన్నారు. తన చివరి చరమాంకంలో భగవాన్ రమణ మహర్షి ప్రేరణతో తిరువన్నమలై శ్రీ రమణ ఆశ్రమంలో గడిపి తన 71 ఒకటవ ఏట1958లో తనువు చాలించి పలువురు మహిళలకు సేవా కార్యక్రమాలలో ఆదర్శప్రాయమయ్యారు. వారిని స్మరించుకొని సేవా కార్యక్రమాలలో వారి ప్రేరణాత్మకమైన అడుగుజాడలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సామాజిక సమరసత వేదిక నాయకులు గద్దం లక్ష్మీ, కరణం సుభాషిని,పోలయ్య, కృష్ణమూర్తి పలువురు నాయకులు పొణకా కనకమ్మ అభిమానులు పాల్గొని అంజలి ఘటించారు...

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు ప్రభుత్వం కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి - ఐ ఎఫ్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు డి పి పోలయ్య డిమాండ్




**సైదాపురం, విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ ,జూన్ 10 :** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం అత్యంత విషాదకరమని, ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు డి పి పోలయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సైదాపురం లోని ఐ ఎఫ్ టి యు కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల భద్రత విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటిప్రమాదాలుజరుగుతున్నాయనిఆవేదనవ్యక్తంచేశారు.మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యుల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని కోరారు. అలాగే గాయపడిన కార్మికులకు రూ.50 లక్షల పరిహారం చెల్లించి, పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఘటనపై న్యాయ విచారణ జరిపి నివేదికను ప్రజలకు వెల్లడించాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించడం ప్రభుత్వంతో పాటు యాజమాన్యాల బాధ్యత అని పేర్కొన్న ఆయన, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ×ఖీఖ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కె చంగల్ రావు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు డి నవ కోటి,ఎం అనిల్,ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బిమమత,నాయకులువెంకటరమణయ్య, అన్నజయ్య లు పాల్గొన్నారు.

## 12న కూటమి రెండేళ్ల సంక్షేమ విజయోత్సవం సభ ను జయప్రదం కు తరలి రండి - మండల టిడిపి అధ్యక్షులు కె సుబ్రమణ్యం రాజు



**సైదాపురం,విజ్ఞాన్ దిన పత్రిక రిపోర్టర్ జూన్ 10 :** చంద్రగిరి నియోజకవర్గం దామ నీడు లో ఎన్ డి ఏ కూటమి ఆధ్వర్యం లో ఈ నెల 12 వ తేదీ శుక్రవారం బారీ బహిరంగ విజయోత్సవ సభకు ఎం ఎల్ ఏ కురుగొండ్ల రామ కృష్ణ ఆదేశాలు తో వెయ్యి మంది జనసమీకరణ చేస్తున్నట్లు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కె సుబ్రమణ్యం రాజు తెలిపారు. సైదాపురం పి ఏ సి ఎస్ కార్యాలయం వద్ద బుదవారం సాయంత్రం టీడీపీ క్లస్టర్ మీటింగ్ ను టీడీపీ మండల అధ్యక్షులు కె సుబ్రమణ్యం రాజు అధ్యక్షతన పి ఏ సి ఎస్ అధ్యక్షులు అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు ల ఆద్వర్యం లో బి ఎల్ ఏ ల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ 2002 ప్రకారం జరుగు తొందని ఓట్లు తొలగింపు లో జాగ్రత్తలు పార్టీ బూత్ కన్వీనర్ లు పాటించాలని సూచించారు. కూటమి సంక్షేమం అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కూటమి నాయకులు బాధ్యత గా కృషి చేయాలని కోరారు. పి ఏ సి ఎస్ అధ్యక్షులు అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ రెండేళ్ళ కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా ముందుకు పోతుందని, చంద్రగిరి నియోజకవర్గం దామనీడు లో జరగబోతున్న బారీ విజయ సంకల్ప సభ ను ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సైదాపురం నుండి శుక్రవారం ఉదయం 8 గంటలకు బస్సులు బయలుదేరనున్నా యని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండలం క్లస్టర్ నాయకులు పెమ్మసాని దిలీప్ నాయుడు,ప్రధాన కార్యదర్శి పెమ్మసాని భాస్కర్ నాయుడు, రాజశేఖర్ రాజు, కె పి రాజు, వెంకటేశ్వర్లు రెడ్డి, కందాటి రాఘవ రెడ్డి, కందాటి విజయలు రెడ్డి, తొండపు విజయ శంకర్ నాయుడు, మేడికొండ రమణయ్య నాయుడు,వరిగొండ సురేంద్ర, పొట్టేళ్ల అశోక్, గుత్తా కిష్టయ్య నాయుడు, పసుపులేటి మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## నేటితో చరిత్ర సృష్టించిన ప్రధాని మోదీ

జవహర్ లాల్ నెహ్రు రికార్డును అధిగమించిన మోడీ...



ప్రధాని నరేంద్ర మోదీ నేటితో సరికొత్త చరిత్ర సృష్టించారు. అత్యధిక కాలం (4,399 రోజులు) పదవిలో కొన సాగిన ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రధానిగా రికార్డుకెక్కారు. దీంతో భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డు.(4,398 రోజులు) బద్దలైంది. నెహ్రూ మొత్తం 6,130 రోజులు ప్రధానిగా పనిచేసినప్పటికీ, 1947 ఆగస్టు 15 నుండి దేశంలో తొలి సాధారణ ఎన్నికలు ముగిసేవరకు (1952 మే 12) ఆయన ఎన్నిక కాకుండానే పదవిలో ఉన్నారు. దేశ తొలి ఎన్నికల తర్వాతే ఆయన 'ఎలెక్టెడ్ పీఎంగా' బాధ్యతలు చేపట్టారు....

VIGNAN PATRIKA APTEL/2024/89102
విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగే హెల్పేజ్ కార్యక్రమం




నెల్లూరు జిల్లా గూడూరు : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగే హెల్పేజ్ కార్యక్రమం ఈ రోజు అనగా 10.06.2026 బుధవారం సాయంత్రం 5.00 గంటలకు చూ= రోటరీ భవనంలో జరిగింది.ఫల సరుకులు , బియ్యం లబ్దిదారులకు పంపిణి చేయబడినవి.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు రోటేరియన్ వి.వెంకటేశ్వర రెడ్డి , పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ రోటేరియన్ మయూరి శ్యామ్ యాదవ్ , హెల్పేజ్ కమిటీ సభ్యులు రోటేరియన్ రవికుమార్, బలరాం రెడ్డి మరియు లబ్దిదారులు పాల్గొన్నారు. రోటరీ అధ్యక్షులు వారి పదవీ కాలం ఈ నెలతో ముగిస్తున్న సందర్భంగా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు రెడ్డి లబ్ధిదారులందరికీ స్వీట్స్ పంచి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది...

## దొనకొండ మెగా పారిశ్రామిక హబ్, పరిశ్రమల స్థాపన పై ఆరా...

ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు...




**దొనకొండ జూన్ 10 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** దొనకొండలో పారిశ్రామిక అవసరాలకు అందుబాటులో ఉన్న భూముల సమగ్ర వివరాలను రెండు వారాలలోగా ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు.బుధవారం ఆయన జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, అద్దంకి ఆర్డీఓ విజయజ్యోతి కుమారిలతో కలిసి దొనకొండ మెగా పారిశ్రామిక హబ్ లోని వివిధ బ్లాకులను సందర్శించారు. ఈ హబ్ లో పరిశ్రమల స్థాపనకు వచ్చిన ప్రతిపాదనలు, అవసరతలు, స్థానిక పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆయా అంశాలపై తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. దొనకొండ ప్రాంతాన్ని 25వేల ఎకరాలతో పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇప్పటికే బీడీఎల్, ఏపీజిఈసి, భవ్య ఇండస్ట్రీ సంస్థలు ఇక్కడ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చాయన్నారు.బీడీఎల్ సంస్థ కోరిన స్థలం సమీపంలోనే హెయిర్ స్ట్రిప్ ఉండడంతో క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించేందుకు తాను వచ్చినట్లు చెప్పారు.ఈ 25 వేల ఎకరాలతో కూడిన హబ్ లో భూసేకరణ త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ, పట్టా, అసైన్డ్, పోరంబోకు తదితర రకాల భూముల సర్వేను కూడా రెండు వారాల్లోగా పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.నీటి ఇబ్బందులు తొలగించాము.దొనకొండ మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేసినవారికి బిల్లులను పూర్తిస్థాయిలో చెల్లించామన్నారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా కూడా ఈ ప్రాంతానికి నీళ్లు రప్పించి పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారి వెంట ఎంపీడీవో వసంతరావు నాయక్, తహసిల్దార్ రమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అన్నా కాంటీన్‌లో మంత్రి నారాయణ సందడి.

పేదలతో కలిసి భోజనం

గత పాలకుల శాడిజంతో పేదల కడుపు కొట్టారు.

అన్నా కాంటీన్ల సంఖ్యను ఇంకా పెంచుతాం.

తమిళనాడులో లేని విధానం ఏపీలోనే ఎందుకు?

గత ప్రభుత్వంపై మంత్రి నారాయణ నిప్పులు

మాపై కోపంతో 2.25 లక్షల మంది కడుపు కొట్టారు.

నెల్లూరులో మంత్రి నారాయణ సంచలన వ్యాఖ్యలు




నెల్లూరు సిటీ లోని ఇందిరాభవన్ రోడ్డులో ఉన్న అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణఆకస్మిక తనిఖీ చేశారు..అక్కడ పేదలతో కలిసి స్వయంగా భోజనం చేసిన మంత్రి, వంటల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గత పాలకుల శాడిజంతో 2.25 లక్షల మంది పేదల కడుపు కొట్టారని ఆరోపించారు.పక్క రాష్ట్రం తమిళనాడులో ప్రభుత్వం మారినా అమ్మా క్యాంటీన్లు నడుపుతుంటే, ఇక్కడ మాత్రం కక్షసాధింపు చర్యలకు దిగారని మండిపడ్డారు. మళ్లీ కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 270 అన్నా కాంటీన్లను పునఃప్రారంభించి, కేవలం 5 లకే అత్యంత నాణ్యమైన భోజనం అందిస్తూ పేదల ఆకలి తీరుస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరిచి, సీఎం చంద్రబాబు నాయుడు గారి హామీ మేరకు అన్నా కాంటీన్ల సంఖ్యను భారీగా పెంచుతామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ మేయర్ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నాయకులు రామకృష్ణ ,పోకల రవి,అజయ్,స్థానిక టిడిపి ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు

## ఇక సెలవు..భారతీరాజా ఆఖరి ఫోటో ఇదే..



తమిళ దిగ్గజ దర్శకుడు భారతీరాజా కన్నుమూసిన విషయం తెలిసిందే.. అయితే ఆయన గత మూడు రోజులుగా కోమాలో ఉన్నారు. గత కొద్ది రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే ఉన్నారు. ఆ సమయంలో ఆయనను పలువురు తమిళ సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు పరామర్శించారు. ఆ సమయంలో తీసిన ఫోటో ఒకటి ఇప్పుడు బయటకు వచ్చింది. చేతులు జోడించి ఇక సెలవు అంటున్నట్టుగా కనిపించిన ఈ ఫోటో.. బహుశా ఆయన ఆఖరి ఫోటో కావచ్చు...

# చీమకుర్తి మండలం రాజుపాలెం లక్ష్మీపురం గ్రామంలో...

**రూ.11 కోట్ల 78 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన...**

**ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్...**

**చీమకుర్తి మండలం జూన్ 10 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** చీమకుర్తి మండలం రాజుపాలెం లక్ష్మీపురం గ్రామంలో 11 కోట్ల 78 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి. ఎన్. విజయ్ కుమార్ .చీమకుర్తి మండలం రాజుపాలెం లక్ష్మీపురం గ్రామ పరిధిలో రామతీర్థం ఆర్చి నుండి యస్.వి.యస్. నగర్ వరకు రూ.8 కోట్ల 88 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బి. ఎన్.విజయ్ కుమార్.చీమకుర్తి మండలం రాజుపాలెం లక్ష్మీపురం గ్రామ పరిధిలో ఆర్ ఎల్. పూరం నుండి కెవి పాలెం వరకు రూ.1 కోటి 50 లక్షల ఐవీఖీ నిధులతో నూతనంగా నిర్మించే డబ్ల్యు.బి.య.రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ .చీమకుర్తి మం రాజుపాలెం లక్ష్మీపురం గ్రామ పరిధిలో ఆర్



ఎల్. పూరం నుండి మువ్వావారి పాలెం వరకు రూ.70 లక్షల ఐవీఖీ నిధులతో నూతనంగా నిర్మించే డబ్ల్యు.బి.య.రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ .చీమకుర్తి మం రాజుపాలెం లక్ష్మీపురం గ్రామ పరిధిలో ఆర్ ఎల్. పూరం నుండి బుడవాడ వరకు రూ.70 లక్షల ఐవీఖీ నిధులతో నూతనంగా నిర్మించే డబ్ల్యు.బి.య.రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్





కుమార్ .చీమకుర్తి మం =ా.పూరం గ్రామంలో రూ.1కోటి 50లక్షల గ్రామ పంచాయతీ నిధులతో గ్రామంలో అంతర్గత రోడ్డులు,సైడ్ డ్రైనేజీలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ .చీమకుర్తి మండలం ఆర్ ఎల్. పూరం గ్రామంలో పంచాయతీకి నూతన ట్రాక్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఐవ కృష్ణ మోహన్ ,ఖఎఓ చైర్మన్ మన్నం ప్రసాద్ ,ఎంపీడీఓ రాఘువ ,ఖవ సునీల్ ,పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు ,మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కూనంనేని లోకేష్ ,నాయకులు పమిడి రవితేజ ,కాంట్రాక్టర్ బొమ్మిశెట్టి మధు ,గ్రామ పార్టీ అధ్యక్షులు పమిడి శ్రీనివాసరావు ,పార్లమెంట్ ఎస్సి సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు ,క్లస్టర్ ఇంచార్జి మన్నం శేషయ్య ,బీసీ సెల్ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాసరావు ,గోగినేని శ్రీనివాసరావు , మలినేని శ్రీనివాసరావు , పమిడి వెంకటేశ్వర్లు , అరె రామ స్వామి ,పులికొండ పంతులు ,పమిడి తిరుపాలు , పమిడి వెంకట రామయ్య ,ఐజ దూడ్డా వెంకట్రావు ,పమిడి రామారావు ,మరియు మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి మోదీ మెగా గిఫ్ట్..

# రూ. 2,534 కోట్ల రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్!

ప్రధానిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకుని రికార్డు సృష్టించారు మోదీ. ఇదే రోజు అమరావతిపై మరోసారి వరాల జల్లు కురిపించారు. 2 వేల 500 కోట్ల వ్యయంతో అమరావతిలో చేపట్టిన రెండు కీలక ప్రాజెక్టులకు మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటిలో ఒకటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయ కాంప్లెక్స్ నిర్మాణం కాగా మరొకటి కేంద్ర ఉద్యోగుల గృహ సముదాయ నిర్మాణం.ప్రధానిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకుని రికార్డు సృష్టించారు మోదీ. ఇదే రోజు అమరావతిపై మరోసారి వరాల జల్లు కురిపించారు. 2 వేల 500 కోట్ల వ్యయంతో అమరావతిలో చేపట్టిన రెండు కీలక ప్రాజెక్టులకు మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటిలో ఒకటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయ కాంప్లెక్స్ నిర్మాణం కాగా మరొకటి కేంద్ర ఉద్యోగుల గృహ సముదాయ నిర్మాణం. అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించిన నేపథ్యంలో, అక్కడ రూ. 2,534 కోట్ల భారీ బడ్జెట్‌తో రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో మోదీ అమరావతిపై ఈ వరాల జల్లు కురిపించడం విశేషం. ప్రస్తుతం విజయవాడ, గుంటూరు పరిసరాల్లో ముక్కలుముక్కలుగా సాగుతున్న కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలన్నింటినీ ఒకే గొడుగు కిందికి తెచ్చేందుకు, ఉద్యోగుల వసతి కల్పించేందుకు ఈ నిధులు కేటాయించారు. రాబోయే నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టులు పూర్తి కానున్నాయి. కేంద్ర కేబినెట్ రెండు కీలక ప్రాజెక్టులకు ఆమోదం



తెలిపింది. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట కొలువుదీరేలా 'సెంట్రల్ సెక్రటేరియట్' నిర్మాణానికి ఆమోదం తెలిపింది మోదీ ప్రభుత్వం. ఈ సెక్రటేరియట్ నిర్మాణానికి 1299 కోట్ల రూపాయలను కేంద్రం ఖర్చు చేస్తోంది. సుమారు 5.53 ఎకరాల విస్తీర్ణంలో 23 లక్షల 25 వేల చదరపు అడుగుల బిల్డప్ ఏరియాలో సెక్రటేరియన్ నిర్మాణం చేపడతారు. 8 వేలమంది ఉద్యోగులు పనిచేసేందుకు అవసరమైన సదుపాయాలు ఇందులో ఉంటాయి. 1800 కార్లు పార్కింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తారు. స్మార్ట్ సిటీ రూపకల్పనలో భాగంగా ఆధునిక సౌకర్యాలతో నిర్మించే ఈ కాంప్లెక్స్ ద్వారా రాష్ట్రంలో కేంద్ర నిధులు, కార్యాలయాల సమన్వయం మరింత సులభతరం కానుందని అధికారులు తెలిపారు. ఈ కాంప్లెక్స్ నిర్మాణంతో 7.5 లక్షల పని దినాల ఉపాధి లభిస్తుంది. అలాగే, అమరావతిలో పనిచేసే కేంద్ర ఉద్యోగులకు గృహ సముదాయం నిర్మించేందుకూ ఆమోదముద్ర వేసింది కేంద్ర కేబినెట్. 1235 కోట్ల రూపాయల వ్యయంతో మల్టీస్టోరేజ్ నివాసాలను నిర్మిస్తారు. ప్రస్తుతం అమరావతిలో ఉద్యోగులకు తగిన అద్దె ఇళ్లు లేకపోవడంతో విజయవాడ, గుంటూరుల నుండి రోజుకు 30-50 కిమీ ప్రయాణించాల్సి వస్తోంది. ఈ ఇబ్బందిని తప్పించేందుకు కార్యాలయాల సమీపంలోనే క్వార్టర్స్ నిర్మిస్తారు. మొత్తం 17 ఎకరాల విస్తీర్ణంలో, 31.30 లక్షల చదరపు అడుగుల నిర్మాణం చేపట్టనున్నారు. టైప్-2 నుండి టైప్-6 కేటగిరీల వరకు మొత్తం 1,504 అత్యాధునిక మల్టీస్టోరేజ్ ఫ్లాట్లు నిర్మిస్తారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి కావడంతో రాజధాని ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ పరిపాలన వేగవంతం అవ్వడమే కాకుండా, వేలాది మంది ఉద్యోగులు వారి కుటుంబాలతో ఇక్కడే స్థిరపడటం వల్ల అమరావతిలో ఆర్థిక, సామాజిక కార్యకలాపాలు ఊపందుకుంటాయి. ఏపీ రాజధాని అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా నిలవనుంది. కేంద్రం ఆధీనంలో చేపట్టిన ఈ రెండు భారీ నిర్మాణాలు నాలుగేళ్లలో పూర్తవుతాయని భావిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాజధానిలో పరిపాలనా కార్యకలాపాలు మరింత వేగవంతం కావడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వారి కుటుంబాలు కూడా ఒకేచోట నివాసం ఉండడం వల్ల అమరావతికి రాకపోకలు కూడా పెరుగుతాయి.

## అమెరికా-ఇరాన్ హోరాహోరీ దాడులు.. కువైట్ ఎమిర్‌కు ప్రధాని మోదీ అత్యవసర ఫోన్ కాల్!

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అదుపు తప్పి యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. శాంతి చర్చల ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య ఘర్షణ రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఈ నేపథ్యంలో పశ్చిమ ఆసియాలో వేగంగా మారుతున్న భద్రతా పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కువైట్ ఎమిర్ షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జాబెర్ అల్-సబాతో ఫోన్లో అత్యవసరంగా చర్చించారు.మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అదుపు తప్పి యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. శాంతి చర్చల ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య ఘర్షణ రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఈ నేపథ్యంలో పశ్చిమ ఆసియాలో వేగంగా మారుతున్న భద్రతా పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కువైట్ ఎమిర్ షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జాబెర్ అల్-సబాతో ఫోన్లో అత్యవసరంగా చర్చించారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఒక ప్రకటన ప్రకారం, ఆ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కువైట్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. వీలైనంత త్వరగా చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాల ద్వారా ఉద్రిక్తతలను తగ్గించి, శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల కువైట్ అంతర్జాతీయ



విమానాశ్రయం లక్ష్యంగా జరిగిన దాడిలో ఒక భారతీయ యువకుడు మరణించగా, పలువురు గాయపడ్డారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించిన ప్రధాని మోదీ, కువైట్ సార్వభౌమత్వానికి, ప్రాదేశిక సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమిర్‌కు హామీ ఇచ్చారు. అలాగే, కువైట్‌లో ఉన్న లక్షలాది మంది భారతీయ సమాజం భద్రతపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటున్నందుకు ఎమిర్‌కు ధన్యవాదాలు తెలిపారు. దౌత్యపరమైన చర్చల ద్వారానే వీలైనంత త్వరగా అక్కడ శాంతిని పునరుద్ధరించాలని మోదీ ఆకాంక్షించారు.

మరోవైపు, గత 24 గంటల్లో అమెరికా, ఇరాన్ మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరింది. హోర్ముజ్ జలసంధి సమీపంలో అమెరికాకు చెందిన 'అపాచీ హెలికాప్టర్' కూలిపోవడమే దీనికి ప్రధాన కారణం. తమ హెలికాప్టర్‌ను ఇరాన్ డ్రోన్ ఢీకొట్టి కూల్చివేసిందని అమెరికా ఆరోపించగా, ఇరాన్ దీనిని ఖండించింది. దీనికి ప్రతికారంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో యూఎస్ సైన్యం ఇరాన్‌పై వరుస దాడులు ప్రారంభించింది. ఇరాన్‌కు చెందిన కీలక తీర ప్రాంతాలైన ఖేష్మ్ ద్వీపం, హోర్ముజ్, జాస్క్, సిరిక్, బందర్ అబ్బాస్, బుషెహర్‌లలోని సైనిక స్థావరాలను అమెరికా లక్ష్యంగా చేసుకుంది.అమెరికా దాడులకు ఇరాన్ అంతే వేగంగా బదులిచ్చింది. బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ సైన్యం డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. ఈ అగ్రరాజ్యాల యుద్ధ కాంక్ష మధ్యప్రాచ్యాన్ని అస్థిరతలోకి నెట్టేస్తోంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం, అక్కడ నివసిస్తున్న భారతీయులను రక్షించడానికి, పరిస్థితిని సమీక్షించడానికి భారత రాయబార కార్యాలయాలు పూర్తి స్థాయిలో అలర్ట్ అయ్యాయి.

## 12న కూటమి రెండేళ్ల సంక్షేమ విజయోత్సవం సభ ను జయప్రదం కు తరలి రండి - మండల టిడిపి అధ్యక్షులు కె సుబ్రమణ్యం రాజు



**సైదాపురం,విజ్ఞాన్ దిన పత్రిక రిపోర్టర్ జూన్ 10 :** చంద్రగిరి నియోజకవర్గం దామ నీడు లో ఎన్ డి ఏ కూటమి ఆద్వర్యం లో ఈ నెల 12 వ తేదీ శుక్రవారం బారీ బహిరంగ విజయోత్సవ సభకు ఎం ఎల్ ఏ కురుగొండ్ల రామ కృష్ణ ఆదేశాలు తో వెయ్యి మంది జనసమీకరణ చేస్తున్నట్లు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కె సుబ్రమణ్యం రాజు తెలిపారు. సైదాపురం పి ఏ సి ఎస్ కార్యాలయం వద్ద బుదవారం సాయంత్రం టీడీపీ క్లస్టర్ మీటింగ్ ను టీడీపీ మండల అధ్యక్షులు కె సుబ్రమణ్యం రాజు అధ్యక్షతన పి ఏ సి ఎస్ అధ్యక్షులు అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు ల ఆద్వర్యం లో బి ఎల్ ఏ ల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ 2002 ప్రకారం జరుగు తొందని ఓట్లు తొలగింపు లో జాగ్రత్తలు పార్టీ బూత్ కన్వీనర్ లు పాటించాలని సూచించారు. కూటమి సంక్షేమం అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కూటమి నాయకులు బాధ్యత గా కృషి చేయాలని కోరారు. పి ఏ సి ఎస్ అధ్యక్షులు అమ్మినేని సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ రెండేళ్ళ కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా ముందుకు పోతుందని, చంద్రగిరి నియోజకవర్గం దామనీడు లో జరగబోతున్న బారీ విజయ సంకల్ప సభ ను ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సైదాపురం నుండి శుక్రవారం ఉదయం 8 గంటలకు బస్సులు బయలుదేరనున్నా యని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండలం క్లస్టర్ నాయకులు పెమ్మసాని దిలీప్ నాయుడు,ప్రధాన కార్యదర్శి పెమ్మసాని భాస్కర్ నాయుడు, రాజశేఖర్ రాజు, కె పి రాజు, వెంకటేశ్వర్లు రెడ్డి, కందాటి రాఘవ రెడ్డి, కందాటి విజయలు రెడ్డి, తొండపు విజయ శంకర్ నాయుడు, మేడికొండ రమణయ్య నాయుడు,వరిగొండ సురేంద్ర, పొట్టేళ్ల అశోక్, గుత్తా కిష్టయ్య నాయుడు, పసుపులేటి మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు ప్రభుత్వం కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి - ఐ ఎఫ్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు డి పి పోలయ్య డిమాండ్




సైదాపురం, విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ ,జూన్ 10 : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం అత్యంత విషాదకరమని, ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు డి పి పోలయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సైదాపురం లోని ఐ ఎఫ్ టి యు కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల భద్రత విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటిప్రమాదాలుజరుగుతున్నాయనిఆవేదనవ్యక్తంచేశారు.మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యుల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని కోరారు. అలాగే గాయపడిన కార్మికులకు రూ.50 లక్షల పరిహారం చెల్లించి, పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఘటనపై న్యాయ విచారణ జరిపి నివేదికను ప్రజలకు వెల్లడించాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించడం ప్రభుత్వంతో పాటు యాజమాన్యాల బాధ్యత అని పేర్కొన్న ఆయన, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ×ఖీఖ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కె చంగల్ రావు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు డి నవ కోటి,ఎం అనిల్,ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బిమమత,నాయకులువెంకటరమణయ్య, అన్నజయ్య లు పాల్గొన్నారు.

Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,